క్లుప్తంగా

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



నిజామాబాద్‌నాగారం: పంజాబ్‌లో ఆగస్టు 7న నిర్వహించే అఖిల భారత జాతీయ ఓబీసీ మహాసభ గోడ ప్రతులను బీసీ సంక్షేమ సంఘం నాయకులు జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్, ఆకుల ప్రసాద్, కరిపె రవీందర్, మాడవేడి వినోద్ కుమార్, కొయ్యాడ శంకర్, శ్రీలత, కోడూరు స్వామి, బసవ రాజు, నర్సయ్య, అనిల్ పవార్, మురళి, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలి



సిరికొండ: ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు బదిలీలు చేయాలని వారు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లకార్డులతో నిరసన తెలిపారు. గత సంవత్సరం బదిలీలు చేపట్టగా కొంతమంది ఉపాధ్యాయులు కోర్టును ఆశ్రయించడంతో బదిలీల ప్రక్రియ నిలిచిపోయిందన్నారు. ప్రభుత్వం చొరవ చూయించి బదిలీలు చేపట్టాలని కోరారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



ధర్పల్లి: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ సూచించారు. మండలంలోని రామడుగు, కేశారం, మైలారం గ్రామాల్లో అమ్మ ఆదర్శ పాఠశాలలో చేపడుతున్న పనులను, మధ్యాహ్న భోజనం, కిచెన్ షెడ్, మరుగుదొడ్లను పరిశీలించారు. పాఠశాలలో చేపడుతున్న పనులు చివరి దశలో ఉన్నందున వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం సిరికొండ, ధర్పల్లి మండలాల మెడికల్ ఆఫీసర్లతో కలిసి గోవింద్‌పల్లిలో ఫ్రైడే–డ్రైడే పనులను పరిశీలించారు. గ్రామ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో బాలకృష్ణ, మెడికల్ ఆఫీసర్ అరవింద్, సుశాంత్, మండల ప్రత్యేక అధికారులు రవీందర్, దామోదర్, రాంప్రసాద్, ఐకేపీ ఏపీఎం సునీత, ఏపీవో వినోద తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట



ఖలీల్‌వాడి: మైనారిటీల సంక్షేమానికి కాంగ్రెస్ పెద్దపీట వేసిందని ఉర్దూ అకడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్ అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో ప్రభుత్వం ఇచ్చిన నిధుల కంటే కాంగ్రెస్ ప్రభుత్వం 40 శాతం నిధులు ఎక్కువగా కేటాయించినట్లు పేర్కొన్నారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు.

వైఎస్సార్ బాటలోనే సీఎం రేవంత్‌రెడ్డి



ఖలీల్‌వాడి: దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బాటలోనే సీఎం రేవంత్‌రెడ్డి నడుస్తున్నారని, వైఎస్ తర్వాత మైనార్టీలకు ఎక్కువ నిధులు కేటాయించింది రేవంత్‌రెడ్డే అని రాష్ట్ర ప్రచార కమిటీ కోకన్వీనర్ సయ్యద్‌ఖైసర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మైనార్టీలకు రూ. 3002.26 కోట్ల నిధులు కేటాయించారని తెలిపారు. సమావేశంలో నరేందర్‌సింగ్, బండారి కిరణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

విద్యారంగానికి తీవ్ర అన్యాయం





తెయూ రిజిస్ట్రార్ యాదగిరికి వినతిపత్రం అందజేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు.. నగరంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నేతలు

- బడ్జెట్‌లో తక్కువ నిధుల కేటాయింపుపై విద్యార్థి సంఘాల ఆగ్రహం
- నగరంలో నిరసన ప్రదర్శనలు

ఖలీల్‌వాడి/నిజామాబాద్‌అర్బన్/తెయూ(డిచ్‌పల్లి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం చేశాయని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపించారు. ఇది ముమ్మాటికీ విద్యార్థి వ్యతిరేక ప్రభుత్వమేనని అన్నారు. ఈమేరకు శుక్రవారం జిల్లాకేంద్రంలో, తెయూలో ఆయా సంఘాల నాయకులు నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. తెలంగాణ యూనివర్సిటీ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్‌ఎఫ్‌ఐ) కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర బడ్జెట్ పత్రాలను దహనం చేశారు. నగరంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో యూఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మ దహనం చేశారు. పలువురు నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 7.31శాతం నిధులు కేటాయించడం సిగ్గుచేటన్నారు. ఏఐఎస్‌ఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు రఘురాం, ఎస్‌ఎఫ్‌ఐ తెయూ ఉపాధ్యక్షులు చిత్రు, మధు, రఘు, శ్రీనివాస్, యూఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి పెద్ది సూరి, వేణుగోపాల్, గణేష్, సాయినాథ్, మారుతి, సందీప్, భీమశంకర్, సాయికిరణ్ పాల్గొన్నారు.

తెయూకు రూ.200కోట్లు కేటాయించాలి

తెయూ(డిచ్‌పల్లి): రాష్ట్ర బడ్జెట్‌లో యూనివర్సిటీలకు కేవలం రూ.500 కోట్లు నిధులు కేటాయించడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని, బడ్జెట్‌ను సవరించి తెలంగాణ యూనివర్సిటీకి రూ.200 కోట్లు కేటాయించాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం వారు తెయూ రిజిస్ట్రార్ యాదగిరికి వినతిపత్రం అందజేశారు. తెయూ సమస్యలను పరిష్కరించాలన్నారు. నాయకులు ప్రిన్స్, రవీందర్, అక్షయ్, ఆకాశ్, రాకేష్ తదితరులున్నారు.

బడ్జెట్‌లో కేటాయింపులు పెంచాలి

నిజామాబాద్‌నాగారం: ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు రూ. వెయ్యి కోట్ల నిధులు కేటాయించాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు మెతుకు శివకుమార్ డిమాండ్ చేశారు. ఈ విషయమై ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ముదిరాజ్‌ల సంక్షేమం కోసంప్రభుత్వం మాత్రం బడ్జెట్‌లో రూ. 50కోట్లే కేటాయించి నిరాశ పరిచిందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఆటో డ్రైవర్లు, ట్రాన్స్‌పోర్ట్ కార్మికులకు నిధులు కేటాయించాలి

ఖలీల్‌వాడి: ఆటో డ్రైవర్లకు, ట్రాన్స్‌పోర్టు కార్మికులకు బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడంపై శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు నిరసన వ్యక్తం చేశారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడు కటారి రాములు మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్ల అందరికీ సంవత్సరానికి రూ. 12,000 భృతి అందజేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ బడ్జెట్లో నిధులు కేటాయించలేదన్నారు. తమ సమస్యలను పరిష్కరించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. యూనియన్ నాయకులు కృష్ణ, ముజీబ్, మజా రహమద్, అబ్దుల్, ప్రభాకర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కార్మిక సంఘ నాయకులు

మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి

ఖలీల్‌వాడి: మత్తు పదార్థాలకు విద్యార్థులు, యువత దూరంగా ఉండాలని నిజామాబాద్ సీనియర్ సివిల్ జడ్జి, డీఎల్‌ఎస్‌ఏ కార్యదర్శి పద్మావతి తెలిపారు. నగరంలోని న్యూ అంబేడ్కర్ భవన్‌లో శుక్రవారం తెలంగాణ నవనిర్మాణ విద్యార్థి సేనా ఆధ్వర్యంలో యంగ్ సైరన్ పేరు మీద డ్రగ్ ఫ్రీ తెలంగాణకు మేము సైతం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమాజంలో ఉన్నటువంటి విద్యార్థులు యువతను మాదకద్రవ్యాలు చెడు మార్గం వైపు తీసుకెళ్తూ వారి ఆరోగ్యాలను, జీవితాలను నాశనం చేస్తున్నాయన్నారు. అంతకుముందు వారు వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళ్లు అర్పించారు. జిల్లా అధ్యక్షుడు మేదరి శేఖర్, డీఏస్పీ సోమనాథ్ ఏసీపీ రాజా వెంకట్‌రెడ్డి, వైద్యులు విశాల్, న్యాయవాది పిల్లి శ్రీకాంత్, బుస్సాపూర్ శంకర్, వినయ్, హర్షవర్ధన్, విష్ణు, అనిరుద్, చందు, మణికంఠ, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



వివేకానంద చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న జడ్జి పద్మావతి, నాయకులు

సంక్షిప్తం

రూరల్ ఎంపీడీవోగా సుబ్రహ్మణ్యం

నిజామాబాద్ రూరల్: రూరల్ మండల ఎంపీడీవోగా సుబ్రహ్మణ్యం శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. మెదక్ జిల్లా పాపన్నపేట మండలం నుంచి ఆయన ఇక్కడికి బదిలీపై వచ్చారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఇన్‌చార్జి ఎంపీడీవో మధురిమ చందూర్‌కు బదిలీ అయ్యారు. రూరల్ మండల పరిషత్ సూపరింటెండెంట్‌గా పని చేసిన ప్రవీణ్ రెడ్డి స్థానంలో గంగాధర్ బాధ్యలు చేపట్టారు. కాగా బదిలీపై వెళ్తున్న మధురిమను మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు సన్మానించారు.

డ్రెయినేజీ, రోడ్డు నిర్మాణానికి భూమిపూజ



నిజామాబాద్ నాగారం: నగరంలోని కంఠేశ్వర్ 19వ డివిజన్‌లో శుక్రవారం డ్రెయినేజీ, రోడ్లు, విద్యుత్ నిర్మాణాలకు కార్పొరేటర్ సవిత ఆధ్వర్యంలో భూమిపూజ చేశారు. మీసాల శ్రీనివాసరావు, విజయ్, గణేశ్, తాడిత పాల్గొన్నారు.

ఆర్టీసీ సిబ్బందికి కంటి వైద్య పరీక్షలు



ఖలీల్‌వాడి:ప్రమాద రహిత వారోత్సవాలలో భాగంగా నిజామాబాద్ డిపో–1లో ఆర్టీసీ సిబ్బందికి శుక్రవారం కంటి పరీక్షలు నిర్వహించారు. రీజినల్ మేనేజర్ జానీరెడ్డి, డిపో మేనేజర్ ఆనంద్, డాక్టర్ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ఏపీపీకి సన్మానం

ఖలీల్‌వాడి:నిజామాబాద్ ఫస్ట్ అడిషనల్ కోర్టు ఏపీపీగా నియమితులైన మహ్మద్ రహీముద్దీన్‌ని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. బార్ అధ్యక్షుడు జగన్మోహన్ గౌడ్, పి రాజు, వసంత్, పిల్లి శ్రీకాంత్, పులి జైపాల్, నారాయణ, బిట్ల రవి, శ్రీనివాస్, శ్రీమన్ తదితరులు పాల్గొన్నారు.

స్వప్నరాణికి జీవన సాఫల్య పురస్కారం

నిజామాబాద్ అర్బన్: ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల ఉపన్యాసకులు డా.స్వప్నారాణికి నగరంలోని శ్రీవిద్యా గణపతి కళాపీఠం వారు జీవన సాఫల్య పురస్కారం అందజేశారు. శుక్రవారం సుభాష్‌నగర్‌లోని సంగీత నృత్య కళాశాల ప్రాంగణంలో సన్మానించారు. ఆత్మీయ అతిథి నరసింహాచారి మాట్లాడుతూ కళలు నేర్చుకోవడానికి వయసు కన్నా మనసు ముఖ్యం అని పేర్కొన్నారు. అష్టావధాన సంస్థ నిర్వాహకులు డా.గణపతి అశోక శర్మ, గాయకులు సముద్రాల రాములు, వీపీ చందన్‌రావు, అయాచితం నాగరాజువర్మ, సుజాత తదితరులున్నారు.

మెగా జాబ్‌మేళా

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో శనివారం జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ప్లేస్‌మెంట్ అధికారి రవీందర్ తెలిపారు. హెచ్‌డీఎఫ్‌సీ, యాక్సిస్ బ్యాంక్‌ల్లో వివిధ రకాల పోస్టులకు ఇంటర్వ్యూలు ఉంటాయన్నారు. అభ్యర్థులు బయోడేటాతో పాటు, విద్యార్హత పత్రాలు తీసుకోని రావాలని సూచించారు. వివరాలకు 9000582809 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

జీపీ కార్యదర్శులకు సన్మానం



డిచ్‌పల్లి: మండలంలోని వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు బదిలీల్లో భాగంగా ఇతర మండలాలకు వెళ్లారు. ఈసందర్భంగా వారిని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల ప్రత్యేకాధికారి యోహాన్, ఎంపీడీవో రవీందర్, ఎంపీవో శ్రీనివాస్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యదర్శులు సునీల్, శిల్ప, రంజిత్, స్టీఫెన్, చంద్రకాంత్, సలాం, ఏపీవో సుధాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

ఖలీల్‌వాడి: నగరంలోని ఎన్ఆర్ భవన్‌లో శుక్రవారం సీపీఐ(ఎంఎల్)మాస్‌లైన్ జాతీయ నాయకులు రాయల చంద్రశేఖర్ సంస్మరణ సభ పోస్టర్లను పార్టీ డివిజన్ కమిటీ నాయకులు ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లా కేంద్రంలో ఈనెల 28న సంస్మరణ సభ నిర్వహిస్తున్నామన్నారు. నాయకులు వెంకన్న, సాయగౌడ్, కిషన్, మురళి, మోహన్, గోదావరి, సంధ్యారాణి, గణేష్, సాయిబాబా, సా యరెడ్డి, కిరణ్, గంగాధర్, సుధారాణి పాల్గొన్నారు.

మోపాల్: మోపాల్, సిర్‌పూర్ గ్రామాల్లో శుక్రవారం రాయల చంద్రశేఖర్ సంతాప సభ కార్యక్రమ పోస్టర్లను ప్రజాపంథా జిల్లా నాయకులు ఆవిష్కరించారు. నాయకులు చంద్రపు సాయాగౌడ్, ఎర్రన్న, గంగాధర్, సాయిబాబా, గంగమల్లు, దండు సాయిలు, జీపీ కార్మికులు శేఖర్, రాములు, స్వరూప పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

మోపాల్: మోపాల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో)గా రాములు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడి ఇన్‌చార్జి ఎంపీడీవో లింగంనాయక్ వేల్పూర్ ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్‌గా బదిలీపై వెళ్లారు. రాములుకు ఎంపీవో కిరణ్‌కుమార్, ఏపీఓ సునీత, ఎస్‌ఏ ప్రదీప్, ఇతర సిబ్బంది సన్మానించారు.

బోర్గాం(పి) వాసికి ఫైరింజన్ ఆపరేటర్ ఉద్యోగం

మోపాల్(నిజామాబాద్‌రూరల్): నగరశివారులోని బోర్గాం(పి) గ్రామానికిచెందిన గుజ్జుల భరత్‌రెడ్డికి ఫైరింజన్ ఆపరేటర్‌గా ఉద్యోగం లభించింది. ఈమేరకు శుక్రవారం రంగారెడ్డి జిల్లా వట్టినాగులపల్లిలో జరిగిన పాసింగ్‌ఔట్ పరేడ్‌లో సీఎం రేవంత్ రెడ్డి ఆయనకు నియామకపత్రాన్ని అందజేశారు.

సారంగాపూర్ చక్కెర ఫ్యాక్టరీని తెరిపించాలి

ఖలీల్‌వాడి: సారంగాపూర్ చక్కెర ఫ్యాక్టరీని తెరిపించేందుకు తగిన నిధులు కేటాయించి రైతులను ఆదుకోవాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అఖిలభారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో అర్సపల్లిలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు షుగర్ ఫ్యాక్టరీకి నిధులు కేటాయించి తెరిపించాలని డిమాండ్ చేశారు. నాయకులు నాయక్‌వాడి నర్సయ్య, కృష్ణ గౌడ్, సాయిలు, గోపాల్ ఉన్నారు

స్కాలర్‌షిప్‌లు మంజూరు చేయాలి

నిజామాబాద్‌అర్బన్: ప్రభుత్వం పెండింగ్ స్కాలర్‌షిప్‌లను వెంటనే మంజూరు చేయాలని, అవసరమైతే వాటి కోసం కళాశాలలను బంద్ చేస్తామని ప్రైవేట్ కాలేజీ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ నాయకులు అన్నారు. నగరంలోని ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం వారు సమావేశం నిర్వహించారు. పలు కళాశాలల యాజమాన్యాలు చాలా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పెండింగ్ స్కాలర్‌షిప్‌లను వెంటనే మంజూరు చేయాలన్నారు. సమావేశంలో సూర్యనారాయణ, రామకృష్ణ, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా డిగ్రీ వన్‌టైం చాన్స్ బ్యాక్‌లాగ్ పరీక్షలు

తెయూ(డిచ్‌పల్లి): తెయూ పరిధిలో కొనసాగుతున్న డిగ్రీ వన్‌టైం చాన్స్ బ్యాక్‌లాగ్ 5, 6వ సెమిస్టర్ పరీక్షలకు శుక్రవారం ప్రశాంతంగా జరిగినట్లు అకడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఘంటా చంద్రశేఖర్ తెలిపారు. గిరిరాజ్ కాలేజ్(నిజామాబాద్), ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కాలేజ్(కామారెడ్డి), ఎస్ఆర్ఎస్‌కే ప్రభుత్వ డిగ్రీ కాలేజ్(బాన్సువాడ), ప్రభుత్వ డిగ్రీ కాలేజ్(ఆర్మూర్) పరీక్షా కేంద్రాల్లో ఉదయం నిర్వహించిన పరీక్షకు 20 మందికి 19 మంది హాజరు కాగా ఒకరు గైర్హాజరైనట్లు పేర్కొన్నారు.

కొనసాగుతున్న పీజీ పరీక్షలు

తెయూ(డిచ్‌పల్లి): తెయూ పరిధిలో కొనసాగుతున్న పీజీ ఇంటిగ్రేటెడ్, పీజీ సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్ పరీక్షల్లో శుక్రవారం 8 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు అకడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఘంటా చంద్రశేఖర్ పేర్కొన్నారు. క్యాంపస్‌లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, న్యాయ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల్లో పీజీ ఇంటిగ్రేటెడ్ 6, 8, 7, 9, 10వ సెమిస్టర్, పీజీ 1, 3వ సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం నిర్వహించిన పరీక్షలో 25 మందికి 25 మంది విద్యార్థులు హాజరైనట్లు చెప్పారు. మధ్యాహ్నం నిర్వహించిన పరీక్షలకు 72 మందికి 64 మంది హాజరు కాగా 8 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు పేర్కొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి



డిచ్‌పల్లి: వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండ పారిశుధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని మండల ప్రత్యేకాధికారి, జిల్లా కార్మికశాఖ డిప్యూటీ కమిషనర్ యోహాన్ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీవో రవీందర్‌తో కలిసి అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మండల ప్రత్యేకాధికారి మాట్లాడుతూ.. గ్రామాల్లో పారిశుధ్య పనులు క్రమంతప్పకుండ నిర్వహించాలన్నారు. వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాల్లో విరివిగా మొక్కలు నాటాలని సూచించారు. ఎంపీడీవో రవీందర్, ఎంపీవో శ్రీనివాస్‌గౌడ్, ఏపీవో సుధాకర్‌రెడ్డి, కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కార్గిల్ విజయ్ దివస్



రాంపూర్‌లో సైనికులను సన్మానిస్తున్న టీచర్లు



నగరంలో కార్గిల్ అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పిస్తున్న న్యాయవాదులు

డిచ్‌పల్లి/ఖలీల్‌వాడి/మోపాల్/నిజామాబాద్‌అర్బన్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో శుక్రవారం కార్గిల్ విజయ్ దివస్‌ను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కార్గిల్ యుద్ధం అమర జవాన్లకు నివాళులు అర్పించారు. డిచ్‌పల్లి మండలం రాంపూర్ జెడ్పీహెచ్‌ఎస్‌లో ఎన్‌సీసీ ఆధ్వర్యంలో హవల్దార్లు అమీర్ పాటిల్, మహేంద్రను సన్మానించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఎన్‌సీసీ అధికారి శ్రీనివాస్ ఖత్రి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే మోపాల్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో అమర వీరులకు విద్యార్థులు, ఉపాధ్యాయులు నివాళులు అర్పించారు. బీజేపీ మండల అధ్యక్షుడు ద్యాప రవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. నగరంలోని సరస్వతీ నగర్ చౌరస్తా వద్ద కార్గిల్ అమర వీరులకు నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. బార్ అధ్యక్షుడు జగన్మోహన్ గౌడ్, రాజ్ కుమార్ సుబేదార్, రాజు, వసంతరావు, న్యాయవాదులు పాల్గొన్నారు. ఏబీవీపీ ఆధ్వర్యంలో నగరంలో కాగడాల ర్యాలీ నిర్వహించారు. వీర జవాన్లకు ఘన నివాళులు అర్పించారు. నాయకులు శివ, రాజు సాగర్, సునీల్, వెంకటకృష్ణ, జగన్, దుర్గా బాలకృష్ణ పాల్గొన్నారు.



మోపాల్ జెడ్పీహెచ్‌ఎస్‌లో..



నగరంలో బీజేపీ ఆధ్వర్యంలో..

ఆధ్యాత్మికం

భక్తిశ్రద్ధలతో కలశ పూజ



డిచ్‌పల్లి: మండలంలోని గాంధీనగర్ కాలనీలోగల శ్రీమహాలక్ష్మీ, శ్రీభూలక్ష్మీ ఆలయంలో శుక్రవారం 51 కలశాలతో కల్కి కలశపూజను మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం శ్రీమహాలక్ష్మీ, శ్రీభూలక్ష్మి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం అమ్మవార్లకు బోనాలతో నైవేద్యాలు సమర్పిస్తామని కాలనీ వాసులు తెలిపారు.

ఘనంగా 'తల్లుల మొక్కల బోనాలు'



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని కంజర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం వన మహోత్సవంలో భాగంగా తల్లుల మొక్కల బోనాలు – పిల్లల అక్షర బోనాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు తల్లి పాదాలను కడిగి తల్లి పేరుతో మొక్కలు నాటారు. అంతకుముందు పిల్లలు బోనాలతో ఊరేగింపు నిర్వహించి, పాఠశాల ఆవరణలోని సరస్వతీ మాతకు సమర్పించారు. అనంతరం వన భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. హెచ్‌ఎం గోపాలచారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైభవంగా ఆలయ వార్షికోత్సవం

మోపాల్: మండలంలోని కంజర్ గ్రామంలో శుక్రవారం యాదవ సంఘం ఆధ్వర్యంలో నాగమ్మ తల్లి ఆలయ రెండో వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు బోనాలతో ఊరేగింపు నిర్వహించి అమ్మవారికి సమర్పించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేశారు. కుల పెద్దలు సాయిలు, ప్యారం నవీన్, ప్యారం రాకేష్, దేవర జనార్ధన్ పాల్గొన్నారు.



లలితాదేవికి గోరింటాకు అలంకరణ



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని న్యాల్‌కల్‌రోడ్డులోగల లలితాదేవిఆశ్రమ ఆలయంలో శుక్రవారం అమ్మవారిని గోరింటాకుతో అలంకరించారు. ఈసందర్భంగా భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులుతీర్చుకున్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)		
		డ్రెస్సడ్	160
		లైవ్	120
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	71,400	వెండి (కిలో)	85,500
22 క్యారెట్స్	65,860		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	30	50	గాజరుగడ్డ	35	50
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	40	60
జీరకాయ	40	60	దోసకాయ	20	40
దొండకాయ	25	50	ఆలుగడ్డ	40	60
జిర్నినుకాయ	80	120	గోబిగడ్డ	25	50
కాకరకాయ	35	50	గోబిపువ్వు	50	70
వంకాయ	40	60	బీట్‌రూట్	30	50
పాలకూర	40	60	కరివేపాకు	40	60
మెంతికూర	60	80	చామగడ్డ	40	60
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	40	60
పుదీనా	100	130	చిక్కుడుకాయ	50	75
క్యాప్సికం	50	75			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	రాయన్(తెలుగు)-10.45, 1.35,4.30,7.25,10.20
స్క్రీన్-2	కల్కి-2898 2డీ(తెలుగు) -4.15 10.20 -4.15,10.20 డెడ్‌పూల్-3డీ(తెలుగు)-1.40,7.30
స్క్రీన్-3	డెడ్‌పూల్-3డీ(తెలుగు)-10.40, 10.40 డెడ్‌పూల్-3డీ(ఇంగ్లీష్)-4.45 కల్కి-2898 2డీ(తెలుగు) -1.20 7.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	డెడ్‌పూల్-3డీ(తెలుగు)-11.15,1.15 డెడ్‌పూల్-3డీ(ఇంగ్లీష్)-4.15,7.15, 10.15
స్క్రీన్-2	కల్కి 2898 ఏడీ(తెలుగు)- 11.20 6.15 రాయన్(తెలుగు)- 3.05 10.00
స్క్రీన్-3	బాడ్ న్యూజ్ (హిందీ)-10.00,4.15, 10.30 పురుషోత్తముడు(తెలుగు)- 1.05,7.20
స్క్రీన్ -4	రామ్ ఎన్ఆర్ఐ(తెలుగు)-10.10 గల్లీ గ్యాంగ్‌స్టార్స్(తెలుగు)- 1.00 ట్విస్టర్స్(ఇంగ్లీష్)-4.20 రాయన్(తెలుగు)- 7.10 పురుషోత్తముడు(తెలుగు)-10.20
దేవి	రాయన్ (తెలుగు)
నటరాజ్	డెడ్‌పూల్ (తెలుగు)
విజయ్	కల్కి-2898 ఏడీ(తెలుగు)